## అయ్యప్పస్వామి దేవాలయాన్ని సందర్శించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**నందిగామ, మార్చి 24, ప్రభాతవార్త:**

నందిగామ మండల కేంద్రంలో ఈనెల 26వ తేదీన జరపనున్న అయ్యప్పస్వామి దేవాలయం విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. వేడుకల ఏర్పాట్లపై అక్కడున్న ఆలయకమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో నందిగామ మాజీ సర్పంచులు కొమ్ము కృష్ణ, వంకాయల రామన్న, మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార్‌గౌడ్, బిజెపి నేత దేపల్లె అశోక్‌గౌడ్, బి.జంగయ్యగౌడ్, చించోటి కృష్ణ, మల్లేష్, బి.కృష్ణయాదవ్, గడ్డల యాదగిరి, అంజియాదవ్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

**-మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్ పిలుపు**

**నందిగామ, మార్చి 24, ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతీ యువకుల పాలిట వరంగా మారనుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల నిరుద్యోగులకు కూడ రాజీవ్ యువ వికాసం పథకాన్ని వర్తింప చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల నుండి మీసేవ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈబిసిలకుసైతం రాజీవ్ యువ వికాసం వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నిరుద్యోగ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ బడిలోకి పెద్ద పాము పరుగులుపెట్టిన టీచర్‌లు, విద్యార్థులు

**-అమ్మ ఆదర్శ పాఠశాలల దుస్థితి**

**మొయినాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:**

తెలంగాణరాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలలో ఘోరమైన దుస్థితి ఎన్నోమార్లు పాఠశాలలోకి పాములు వచ్చాయంటూ, అంగన్‌వాడీకేంద్రం ఎదుట పలుమార్లు పెద్దపెద్దపాములు వస్తున్నాయని, చెప్పినా విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వబడిలో పిల్లలు అంటే కనీసం మానవత్వం కూడా లేదని, పట్టించుకోవడంలేదని గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పాములకు స్థావరమైనట్లు కనిపిస్తుంది. అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు ఏమయ్యాయి ప్రభుత్వాలు ప్రభుత్వబడులను ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా చేస్తున్నామని, కాస్మెటిక్స్, మెస్‌చార్జీలు పెంచామంటూ గొప్పలు చెపుతున్నారు. కాని వారు చెప్పేమాటలకు స్థానికంగా ఉన్న పరిస్థితులు వేరుగా ఉన్నాయి. మొయినాబాద్ మున్సిపాలిటిలోని సురంగల్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ పాఠశాలకు వెనకాల ఒక పదిఫీట్లు కూలిపోయి కొన్ని సంవత్సరాలు గడుస్తుంది. గోడకూలిన ముందటనే అంగన్‌వాడీ విద్యార్థులకు గదిని కేటాయించారు. చాలాసార్లు పాములు వస్తున్నాయని, పాఠశాలలో ఇంకా చాలా గదులు ఖాళీగానే ఉన్నాయని, వేరే గది కేటాయించమని పలుమార్లు కోరినా ఎవరు స్పందించడంలేదని, విషయం తెలిసిన వార్త పత్రిక విలేకరి సంఘటన స్థలానికి వెళ్లి అక్కడ ఫోటోలు, వీడియోలు తీసి, మండల ఎంఈవోకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో గోడకూలి పాములు వస్తున్నాయని చెప్పినప్పటికీ ఆయన చూస్తానని చెప్పారు, కాని ఎలాంటి చర్యలు తీసుకోవడంగాని అంగన్‌వాడీకి గదిని కేటాయిండం గాని జరగలేదు. ఉన్నటువంటి గదికి సరైన తలుపులులేవు. ఎన్నోమార్లు పాములు వచ్చి, అంగన్‌వాడీలో విద్యార్థులకు పెట్టాల్సిన కోడిగుడ్లను తిన్న సందర్భాలు చాలానే ఉన్నాయి, పిల్లలకోసం పెట్టిన తినుబండారాలను కూడా తిన్న సందర్భాలు లేకపోలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు మాత్రం, ప్రభుత్వబడులపై ప్రజలకు నమ్మకంలేదని, బీద,బిక్కి, రెక్కాడితే గాని డొక్కాడని పేదవర్గాల బిడ్డలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తున్నారని, వచ్చే కొంతమందికి కూడా ఇలాంటి దుస్థితి ఉందని మొరపెట్టుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వ బడి అంటే ప్రజలు జంకుతున్నారని, ఇంకా ఇలాంటి పరిస్థితులను చూస్తే ఇంకా నమ్మకం పోతుందని, పసిపిల్లలు చదివే పాఠశాలలో పాములతో ఇంత ప్రమాదం పొంచి ఉందని, పిల్లలకు ఏమైనా జరగరానిది జరిగితే ఏ అధికారులు బాధ్యత వహిస్తారో చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు, ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై చూపిస్తున్న కపటప్రేమకు సురంగల్‌లోని ప్రభుత్వ పాఠశాల నిదర్శనమని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పసిపిల్లల ప్రాణాలకు హమీ ఎవరిస్తారో చెప్పాలని కోరుతున్నారు.

## దివ్యాంగుల అవగాహన సదస్సు

### యుడిఐడి కార్డుల జారీ కోసం చర్యలు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, ప్రభాతవార్త:**

దివ్యాంగులకు యూనిక్ డిజెబిలిటి ఐడికార్డులు జారీ చేయ టానికి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా అదనపుకలెక్టర్ రాధికగుప్తా పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో దివ్యాంగులకు యూనిక్ డిజెబిలిటి ఐడి కార్డుల జారీకోసం దివ్యాంగుల ప్రతినిధులకు అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్స్ పొందటానికి యూనిక్ డిజెబిలిటి ఐడి కార్డుల జారీకోసం తమవివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈవిషయంపై సదస్సులో పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా యూనిక్ డిజెబిలిటి ఐడికార్డు ప్రక్రియను వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత, మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిహెచ్‌ఎంసి డివిజన్ల కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిఓలు, డిఆర్‌డిఎ సంస్థ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని దివ్యాంగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకే నిర్మాణం చేపట్టాం

**-మున్సిపల్ అధికారులు అడ్డుకోవడం సరికాదు**
**- బాధితులు రామకృష్ణ, లక్ష్మణ్ ఆవేదన**
**-రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి నిర్మించుకోండి**
**-కమిషనర్ సుమన్‌రావు సూచన**

**శంషాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:**

శంషాబాద్ పురపాలకసంఘంపరిధిలోని బృందా వన్ కాలనీలో చట్టపరంగా తమకు కేటాయించిన ప్లాట్లలోనిర్మాణంచేస్తుండగా మున్సిపల్‌అధికారులు అడ్డుకోవడం సరికాదని ఆ ప్లాట్ యజమానులు చింతల రామకృష్ణగుప్త,చింతల లక్ష్మణ్‌గుప్త పేర్కొ న్నారు. శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని బృందావన్‌కాలనీలో దాదాపు 20 సంవత్సరాలుగా కోర్టులో కొనసాగిన వివాదంపై హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో తాము నిర్మాణాన్ని చేపట్టామని వారు తెలిపారు. దాదాపు 24 సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ అవసరాల కోసం తమ స్థలాన్ని తీసుకున్నారని అందుకు పరిహారంగా బృందావన్‌కాలనీలో ప్రత్యామ్నాయస్థలాన్ని కేటాయించారని వారు తెలిపారు. ఇదిలా ఉండగా కాలనీసంక్షేమసంఘం సభ్యులు కొందరు తమకు కేటాయించిన స్థలంలో నిర్మాణాలుచేయకుండా కోర్టుకువెళ్లారని వివరించారు. దీనితో వివిధ న్యాయ స్థానాలలో కేసులు నడిచిన అనంతరం తమకు అనుకూలంగా స్పష్టమైన తీర్పురావడంతో తాము పనులు మొదలుపెట్టామని వివరించారు. మున్సిపల్ అధికారులు పనులు అడ్డుకోవడంపట్ల అభ్యంతరం వ్యక్తంచేశారు. నిర్మాణంచేపడితే తమ ప్రాణాలు తీస్తామని బెదిరించినవారిపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని వివరించారు. చట్టపరంగా తమది అయిన స్థలంలో నిర్మాణాలు అడ్డుకోవడం ఏమాత్రం సమంజసంకాదని, ఇది కోర్టుధిక్కరణ కిందికి వస్తుందని రామకృష్ణ, లక్ష్మణ్‌లు తెలిపారు.

**మున్సిపల్ కమిషనర్ వివరణ:**

ఈవివాదంపై మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు ను వివరణకోరగా గతంలో గ్రామపంచాయతీ వీరికి స్థలం కేటాయించిన పత్రాలు తమకు అందలేదని రిజిస్ట్రేషన్ పత్రాలుచూపించి వారు నిర్మాణం చేసు కుంటే తమకుఎలాంటి అభ్యంతరంలేదనిఅన్నారు. కాలనీవాసులు దీనిపై ఫిర్యాదుచేసినందున పనులు నిలిపివేయడం జరిగిందని సరియైనపత్రాలు చూపి స్తే వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వ్యవసాయపరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి

**-మండల వ్యవసాయ అధికారి కర్ణకర్‌రెడ్డి**

**కోట్‌పల్లి, మార్చి 24, ప్రభాతవార్త:**

అర్హులైన రైతులు వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండలవ్యవసాయాధికారి కర్ణకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కోట్‌పల్లి మండల కేంద్రంలో అయనమాట్లాడారు. మండలానికి సబ్సిడీలో మంజూరైనపరికరాలు 4బ్యాటరీస్ప్రేయర్స్ రూ,1000సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అదే విధంగా 4తైవాన్‌స్ప్రేయర్స్, రూ.9000సబ్సిడీ ఉందన్నారు. 2ట్రాక్టర్స్‌కు సంబంధించి రోటవేటర్స్ పరికరాలు రూ.45000సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తుం దన్నారు. 2కల్టివేటర్‌పరికరాలు రూ,18000సబ్సిడీ ఉందన్నారు. మండలం లో ఆసక్తిగల మహిళారైతులు మాత్రమే అప్లికేషన్ చేసుకోవాలన్నారు.

# అర్జీదారులతో గౌరవంగా మెలగాలి

### కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అందిన 99అర్జీలు ఎప్పుడు అర్జీలతో వచ్చినా అధికారులు గౌరవంగా వ్యవహరించాలి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

ప్రజావాణిలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ గౌతమ్
పాల్గొన్న అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, మార్చి 24, ప్రభాతవార్త:** అర్జీలు ఇచ్చేవారితో అధికారులు గౌరవంగా వ్యవహరించాలని, ప్రజావాణిలోకాకుండా ఎప్పుడు దరఖాస్తులతోవచ్చినా వారిని అధికారులు గౌరవించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజలనుంచి 99అర్జీలు, దరఖాస్తులు,వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను, అర్జీలను, వినతులను, ఫిర్యాదులను వెంటనే పరిశీలించి సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కరించి దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. వివిధశాఖల అధికారులు దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనేపరిశీలించి పరిష్కారానికి తగుచర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆలయభూమిని కాపాడాలి..**

ఘట్‌కేసర్ మున్సిపాల్టీ పరిధిలోని గట్టు మైసమ్మ ఆలయభూమిని కాపాడాలని కోరుతూ నాయకులు కొమ్మిడి మహీపాల్‌రెడ్డి, పలువురు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. ఆలయ ప్రాంగణంలోని సింగరాయగుండ్లను కొందరు కాకతీయ బిల్డర్స్ తొలగించారని ఆరోపిస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు, అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డిలకు, ఆతరువాత దేవాదాయ కమిషనర్ హనుమంతరావుకుకూడా ఫిర్యాదుచేసినట్లు నాయకులు పేర్కొన్నారు. గుండ్లను తొలగించటం వల్ల భారీపేలుళ్లు జరిగే అవకాశాలు ఉన్నాయని, భక్తులకు ఇబ్బందులు, అసౌకర్యంకలిగే అవకాశముందన్నారు. ఆలయప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని, ఆలయపరిసరభూములనుకూడా ఆక్రమించటానికి ప్రయత్నిస్తున్నారని, వెంటనే పరిశీలించి విచారణకు తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, ప్రభాతవార్త:**

ప్రజాఫిర్యాదుల ఽ పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశముహాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణిసందర్భంగా జిల్లాలో వివిధప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 116ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూసమస్యలు, ఆసరాపెన్షన్లు, ఇరిగేషన్, భూసర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.మండలాలకుసంబంధించిన పలుగ్రామాల ప్రజలు ఇచ్చిన భూసమస్యలపై ఫిర్యాదులు పరిశీలించారు. ప్రజాఫిర్యాదుల ఽ పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భూసమస్యలకు సంబంధించిన ఫిర్యాదుల ఽ సంబంధిత అధికారులకుపంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారులకు హామీయిచ్చారు.సమావేశంలో అదనపుకలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన భీభత్సం-కూలిన సూచిక బోర్డు

గాలివాన భీభత్సానికి నేలకొరిగిన సూచిక బోర్డు

**కొడంగల్, మార్చి 24, ప్రభాతవార్త:**

కొడంగల్ మండలంలో సోమవారం సాయంత్రం కురిపిన గాలివాన భీభత్సం ప్రజలను అతలాకుతలం చేసింది. ఒక్కసారిగా ఈదురుగాలు లతోకూడిన గాలివానభీభత్సానికి పట్టణశివారులోని హైద్రాబాద్- బీజపూర్ 163జాతీయరహదారిపై ఉన్న సూచినబోర్డు కూలిపోయింది. దీంతో ఒక్కసారిగా జాతీయరహదారిపై వచ్చిన వాహనాలతో సుమారు గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు రహదారిపై కూలిన సూచికబోర్డును పక్కకుతొలగించి రాక పోకలను పునరుద్ధరించారు. ఇదిలావుండగా గాలివాన భీభత్సానికి చేతికొచ్చినపంటలు నేలమట్టమయ్యాయి. మామిడితోటల్లో మామిడి కాయలు నేలరాలాయి.

## ప్రజలకు నాణ్యమైన సేవలుఅందించాలి

**-అదనపు కలెక్టర్ సుధీర్**

కారుణ్య నియామక పత్రాలు అందుకున్న అర్హులు

**వికారాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:**

ప్రభుత్వోద్యోగులు ప్రజలకు నాణ్యమైనసేవలు అందించాలని అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. జిల్లాపరిషత్ ద్వారా 16మంది అర్హులకు సోమవారం కారుణ్య నియామకపత్రాల ఽ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్‌శాఖలో ఖాళీలులేక దీర్ఘకాలంగా కారుణ్య నియామకాలు చేపట్టలేదన్నారు. ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కలు ప్రత్యేకంగా చొరవ తీసుకొని అటెండెర్‌పోస్టులు జూనియర్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసి కారుణ్య నియామకాల ఽ చేపట్టడం జరిగిందని చెప్పారు. జిల్లాపరిషత్ వికారాబాద్‌లో మొత్తం 16మందికి పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు ప్రజలకు నాణ్యమైనసేవలు అందిచేందుకు కృషిచేయాలని ఆయన సూచించారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందకుమార్ మాట్లాడుతూ, గతప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో కుటుంబపెద్దను కోల్పోయిన కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. సంవత్సరాల తరబడి ఈనియామకాల ఽ చేపట్టాలని ప్రభుత్వంపై తీవ్రవత్తిడి తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖామాత్యులు ప్రత్యేక చొరవతో ఈ నియమకాలు అందించడం చాలా గొప్ప విషయమని దీనికి వారికి సంఘంతరపున ప్రత్యేకధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లాఅధ్యక్షుడు రాజేందర్, జిల్లాపరిషత్ సిబ్బంది చంద్రశేఖర్, వినయ్‌కుమార్, బెన్నీ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ హంతకులను కఠినంగా శిక్షించాలి

**-కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ, మాజీ శాసనసభ్యులు కెఎల్‌ఆర్**

**మహేశ్వరం, మార్చి 24, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ సీనియర్‌నాయకులు, న్యాయవాది ఇజ్రాయిల్‌ను అతికిరాతకంగా హత్యచేసిననిందితులను కఠినంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన మృతికి కెఎల్‌ఆర్ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఉదయం వాకింగ్‌కువెళ్తున్న సమయంలో దుండగులు కత్తితోదాడిచేసి చంపడం దారుణమన్నారు. ఇజ్రాయిల్ పై దాడిచేసి హత్యచేసిన నిందితులను,వారివెనుక ఉన్నవారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఇజ్రాయిల్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

## ప్రజావినతులను తక్షణమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 56 ఫిర్యాదులు

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది**

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:**

ప్రజాసమస్యల సత్వరపరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి(56) ఫిర్యాదులువచ్చాయి. జిల్లాలోని వివిధప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమసమస్యలను జిల్లాకలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవతరగతి పరీక్షల అనంతరం హాస్టల్స్, సంక్షేమ వసతిగృహాలలో ఉండేపిల్లలను జాగ్రత్తగా వారి ఇళ్లకు పంపించేవిధంగా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు సూచించారు. సర్వేను వేగవంతంచేయాలని పిడిహౌసింగ్‌కు తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలపరిధిలో తాగునీటికొరత ఏర్పడకుండా చూడాలని డిపిఓలకు మున్సిపల్ కమిషనర్లకు, మిషన్ భగీరథ అధికారికి సూచించారు. రెవెన్యూశాఖకు25, ఇతరశాఖలకు31 మొత్తం56 దరఖాస్తులు అందాయన్నారు.కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా రెవెన్యూఅధికారి సంగీత, వివిధశాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**-స్కూటీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు**

తుర్కపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 24, ప్రభాతవార్త:**

తుర్కపల్లిగ్రామ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఓయువకుడు మృతి చెందాడు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలపరిధిలోని తుర్కపల్లి భారత్ బయోటెక్ సమీపంలో రోడ్డుప్రమాదం సంఘటన జరిగింది. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి కథనంప్రకారం తుర్కపల్లిగ్రామానికి చెందిన షాదుల్లా (27) స్కూటీపై కొల్తూర్ వైపున నుంచి తుర్కపల్లి ఇంటికి యాక్టీవా స్కూటీపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్‌కె ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు నెంబరు టిఎస్08యుజె6299 గలది అతివేగంగా వస్తూ యాక్టీవా స్కూటీ నెంబరు టిఎస్08జెఎ8085గల దాన్ని ఢీకొనటంతో స్కూటీపై ఉన్న షాదుల్లా తలకు తీవ్రగాయాలయి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు

**జిల్లేడుచౌదరిగూడ, మార్చి 24, ప్రభాతవార్త:**

జిల్లెడుచౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ ఎస్ఎస్ గార్డెన్‌లో నిర్వహిం చిన కరాటేపోటీల్లో విద్యార్థులు తమప్రతిభను కనబరిచారు. బ్రూస్లీ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టోర్నమెంట్ నిర్వహించినట్లు మాస్టర్ నందు తెలిపారు. ఈటోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మెడల్స్, సర్టిఫికెట్‌లు అందజేశారు. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, తదితరులు ఉన్నారు.

కరాటే విద్యార్థులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## కూరగాయల వ్యాపారి ఆత్మహత్య

**-మృతుడు రాజస్థాన్ వాసి..అవుషాపూర్‌లో ఘటన**

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:**

అప్పులబాధతో ఓకూరగాయల వ్యాపారి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన భూపాల్‌సింగ్(30) ఆరుసంవత్సరాల క్రితం బీబీనగర్ పరిసర ప్రాంతాలలో బ్రతుకుతెరువు కోసం వచ్చి కూరగాయాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఐదునెలల క్రితం ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌కు వచ్చి భార్య కూతురుతో కలిసి ఓఇల్లు అద్దెకు తీసుకొని ఉంటూ కూరగాయల విక్రయాలు చేస్తుండేవాడని తెలిపారు. సోమవారం తన భార్య బీబీనగర్‌కు వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికివచ్చిచూడగా ఇంట్లో భర్త భూపాల్‌సింగ్ సీలింగ్ ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. చుట్టుపక్కల వారి సాయంతో కిందకి దింపి అంబులెన్సుకు ఫోన్‌చేయగా వారుచేరుకొని పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లుగా నిర్ధారించారు. గతకొంతకాలంగా అప్పుల బాధలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని కుటుంసభ్యులు తెలిపారు. ఈమేరకు మృతుని సోదరుడు గజేంద్రసింగ్ ఇచ్చిన ఫిర్యాదుతో మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికితరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## బిజెపి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి : భరత్‌గౌడ్

భరత్‌గౌడ్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు యుద్ధసైనికుల్లాగా పనిచేయాలని మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షుడు భరత్ గౌడ్ అన్నారు. సోమవారం భరత గౌడ్‌ను బిజెపి నేత దోనేటి సత్యం మరికొంత మంది నేతలు, కార్యకర్తలతో కలిసి భేటి అయ్యారు. ఈ కార్యక్రమంలో భోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు వి రాజశేఖర్, రవీందర్ గౌడ్, లక్ష్మీనారాయణ (బంటి),మారుతి, కార్తీక్, ఉల్లాస్. కిరణ్ ఇతర బిజెపి సభ్యులు పాల్గొన్నారు

## నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి న్యాయం చేయాలి : ఎమ్మెల్యే శ్రీ గణేష్

**కంటోన్మెంట్,మార్చి 24 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌లోని రక్షణ శాఖ,సివిల్ ఎవియేషన్ స్థలాల్లో నివాసం ఉంటున్న 11 వేల కుటుంబాలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అసెంబ్లీలో ప్రస్తావించారు. రక్షణ శాఖ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న నిరుపేదలు కొన్ని సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు.వారికి కనీస సౌకర్యాలు మెరుగుపర్చడంలో బోర్డు విఫలమైందన్నారు. అసెంబ్లీ ఎసాక్షిగా 11 వేల కుటుంబాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పట్టించు కోలేదన్నారు. రక్షణ శాఖ స్థలాల్లో సాయిబాబా హట్స్, చిన్న కమేళా, నందమూరి నగర్, మడ్‌పోర్ట్ హట్స్,108 బజార్, సెంట్రల్ బ్యాట్రీ, రెడ్డి కంపౌండ్, సివిలి ఎవియేషన్ స్థలాల్లో అన్నా నగర్, రసూల్‌పురా, ఇందిరమ్మ నగర్, శ్రీలంక బస్తీలలో కనీస సౌకర్యాలు లేవన్నారు. ప్రభుత్వం వెంటనే వాటిపై దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వంతో భూములను బదలాయించుకొని పేదల సొంత ఇంటి కళను నెరవేర్చుకోవాలన్నారు.

## అందుబాటులోకి స్పోర్ట్స్ షోరూం

**మెహిదీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త :** నగర ప్రజలకు మరో స్పోర్ట్స్ బైక్స్‌షోరూమ్, సర్వీసింగ్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది. గుడిల్కాపూర్ ఫిల్లర్ నెంబర్ 71 వద్ద సోమవారం ఫార్చ్యూన్ హోండా బిగ్ వింగ్ స్పోర్ట్స్ బైక్స్‌షోరూమ్ కమ్ సర్వీసింగ్‌సెంటర్ ఘనంగా ప్రారంభించబడింది. హోండా కంపెనీ డీల్ డెవలప్‌మెంట్ మేనేజర్ మోహిత్ దిమాన్, మేనేజర్ దేవర్గా దత్తా ఎగ్జిక్యూటివ్ రాజేత్ మహాజన్‌లు బిగ్ వింగ్ షోరూమ్, సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కస్టమర్లకు స్పోర్ట్స్ బైక్‌లను డెలివరీ చేశారు. అనంతరం ఫార్చ్యూన్ హోండా డైరెక్టర్లు నీరవ్ మోదీ, అశీశ్ మోదీ, సీఈవో పీటర్ పాల్, సీయఫ్ఓ రవి ప్రకాష్ లు మీడియా సమావేశంలో తమ స్పోర్ట్స్ బైక్ ల విశిష్టతలు, షోరూమ్, సర్వీసింగ్ సెంటర్ విశేషాల గురించి వివరించారు.

## సెమిస్టర్ ఫలితాలను తక్షణమే ప్రకటించాలి

ప్రిన్సిపల్ ఛాంబర్ ఎదుట బైఠాయించిన విద్యార్థులు

**సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** సెమిస్టర్ ఫలితాలను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిజాం కళాశాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ ఛాంబర్‌ను ముట్టడించారు. విద్యార్థులు ప్రిన్సిపల్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం డిగ్రీ 3వ సంవత్సరం విద్యార్థులకు 5వ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించి, ఇంతవరకు ఫలితాలు ప్రకటించకపోవడం దారుణమన్నారు. ఫలితాలు ప్రకటించకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అనేక కళాశాలలో ఫలితాలు ప్రకటించాయని, కాని ఒక్క నిజాం కళాశాల మాత్రమే ప్రకటించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఏమౌవుతుందోనని ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ తక్షణమే ఫలితాలను ప్రకటించాలని వారు డిమండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. దీంతో విద్యార్థుల వద్దకు వచ్చిన ప్రిన్సిపల్ రాజశేఖర్ వచ్చి కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఫలితాలను ప్రకటించలేకపోయామని, ఏప్రిల్ 7వ తేదీలోగా ఫలితాలను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

## ఎయిడెడ్ టీచర్లకు జీతాలివ్వండి : టీఎస్‌యూటీఎఫ్

**ముషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు, మోడల్ స్కూళ్లల్లో పనిచేస్తున్న టీచర్లకు ఫిబ్రవరి నెల జీతాలు తక్షణమే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 010 పద్దు కింద వేతనాలు పొందే ఉద్యోగులకు మాత్రమే ప్రతినెలా మొదటి తేదీన వేతనాలు విడుదల చేస్తున్నప్పటికీ ఇతర ఉద్యోగులకు మాత్రం వేతనాల చెల్లింపుకు నిర్దిష్ట తేదీ ఉండటం లేదని ఆరోపించారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులు కొందరికి జనవరి వేతనాలు కూడా ఇంకా అందలేదని, ఫిబ్రవరి నెల వేతనాలు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేయలేదని, నిర్ణీత సమయానికి వేతనాలు అందక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఇ కుబేర్‌లో పెండింగ్ ఉన్న ఎయిడెడ్ మరియు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల జనవరి, ఫిబ్రవరి వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు వినతి పత్రం అందచేశారు.

## బాలాజీ నగర్‌లో ఉచిత ఆరోగ్య కేంద్రం

ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు వై.అనిల్ చారి.

**మెహిదీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త :** ఉచిత ఆరోగ్య కేంద్రాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని బిజెపి రాష్ట్ర నాయకులు వై. అనిల్ కుమార్ చారి అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో సోమవారం విజయ డయాగ్నాస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్రీ హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వై. అనిల్ చారి మాట్లాడుతూ.. ఫ్రీ హెల్త్ క్యాంపులు బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పేద ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో విజయ డయాగ్నస్టిక్ సెంటర్ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పాన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి, కాలనీ పెద్దలు నరసింహారెడ్డి, నరహరి చారి, శర్మ, డాక్టర్ లక్ష్మణ్ రావు, రాజు, విజయ డయాగ్నాస్టిక్ సెంటర్ ఏరియా ఇన్ చార్జ్ శ్రీకాంత్, శాపద్ ఖాన్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహనదారులూ... వేగం కన్నా ప్రాణాలు మిన్న

- ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి
- ఎంజిఐటిలో రహదారి ప్రమాదాలపై పేయింటింగ్ పోటీలు

**నార్సింగి, మార్చి 24 ప్రభాతవార్త :** వాహనదారులూ... వేగం కన్నా ప్రాణాలు మిన్న అన్న విషయంను అనుక్షణం గుర్తుంచుకోవాలని ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గండిపేటలోని ఎంజిఐటి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులకు "రహదారి ప్రమాదాలు"పై పేయింటింగ్ పోటీలను నిర్వహించింది. విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని అతివేగంతో అంగవైకల్యం, ప్రాణాలు కోల్పోయిన చిత్రాలు, ఆపై తల్లిదండ్రులు, భార్యా, బిడ్డల కష్టాలు కళ్లకు కట్టినట్లు పేయింటింగ్‌లు వేసి నిర్వాహకులచేత శభాష్ అనిపించుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు కూడా అందించి, అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ యువత అతివేగంగా వాహనాలు తోలి తమ ప్రాణాలను కోల్పోతూ, తల్లిదండ్రులకు తీరని దుఃఖంను మిగిలిస్తున్నారన్నారు. అతివేగం ప్రాణాంతకానికి దారి తీస్తుందన్న వాస్తవంను వాహనదారులంతా

రహదారి ప్రమాదాల పేయింటింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి.

గుర్తుంచుకోవాలన్నారు. వాహనంపై కూర్చున్న ప్రతీసారి మనపై ఆధారపడ్డ తల్లిదండ్రులు, భార్యా, బిడ్డలను గుర్తు చేసుకొని వాహనాలను నడిపించాలని సూచించారు. రహదారి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ద్విచక్రవాహనదారులైతే హెల్మెట్‌ను, కార్లు తోలే వారైతే సీటు బెల్టులను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి, ఆర్ట్స్ క్లబ్ ఇంచార్జి ఏ.వీరభద్రారావ్, డాక్టర్ యం.రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన జలమండలి అధికారులకు సన్మానం

**నార్సింగి, మార్చి 24 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని మూడో వార్డులో నీటి సమస్య పరిష్కారంకు కృషి చేసిన జిఎం, మేనేజర్లకు మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వేసవి ప్రారంభం కావడంతో మూడో వార్డులోని చాలా ఇళ్లల్లో ఉన్న బోర్లు ఎండిపోయాయి. జల మండలి నుంచి వచ్చే నీరు సన్నని ధారలాగా సరఫరా అవుతుంది. వారానికి ఒకసారి మాత్రమే వదులుతున్నారు. దీంతో ప్రజలు నీటి సమస్యతో అల్లాడిపోయారు. ప్రజల ఇబ్బందులను చూసిన మాజీ కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి వెంటనే జల మండలి జీఏం, మేనేజర్, మాజీ డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్‌రెడ్డిలను కలిసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. పలుమార్లు వారి కార్యాలయాల చుట్టూ తిరిగారు. దీంతో స్పందించిన జల మండలి జిఎం, మేనేజర్లు మూడో వార్డులో జంక్షన్ ఏర్పాటు చేసి, కొత్త మోటార్‌ను బిగించారు. దీంతో నీటి సరఫరా పెరిగింది. నీటి సరఫరాను పెంచిన జల మండలి అధికారులందరిని సోమవారం సంతోషిరాజిరెడ్డి కలిసి షాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె

జల మండలి మేనేజర్‌ను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ సంతోషిరెడ్డి.

మాట్లాడుతూ వేసవి ముగిసేంత వరకు రెండు రోజులకు ఒకమారు ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలని అధికారులను కోరామన్నారు. జంక్షన్ ఏర్పాటుతో నీటి ఇబ్బందులు చాలా వరకు దూరమవుతాయని పేర్కొన్నారు. ఎంపిటిసిగా, కార్పొరేటర్‌గా రెండుమార్లు ఎన్నికల్లో ఓట్లు వేసి నన్ను గెలిపించిన ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతానని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దూరం చేయడంలో కలిగే సంతృప్తి మాటల్లో వర్ణించలేమని, అనుభవిస్తేనే తెలుస్తుందన్నారు.

## డంపింగ్‌యార్డ్‌ను రద్దు చేయాలి : జూలకంటి రంగారెడ్డి

**ధర్నాచౌక్, మార్చి 24, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారానగర్ డంపింగ్ యార్డును రద్దు చేయాలని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో సంగారెడ్డి జిల్లా ప్రజాసంఘాల పోరాట వేదిక జేఏసీ ఆధ్వర్యంలో ప్యారానగర్, నల్లవల్లి డంపింగ్‌యార్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములుతో కలసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్యారానగర్, నల్లవల్లి ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనావాసాలకు దూరంగా పర్యావరణానికి నష్టం లేకుండా డంపింగ్‌యార్డు ఏర్పాటుచేయాలని సూచించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ గ్రామంలో, మండలంలో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా, ప్రజలకు వ్యతిరేకంగా ప్యారానగర్‌లో 152 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డుకు కేటాయించిం

ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఎస్.వీరయ్య

దని, జీహెచ్ఎంసీ రాంకీ సంస్థకు డంపింగ్‌యార్డు నిర్మాణ పనులు అప్పజెప్పిందని ఆరోపించారు. మూడు లక్షల మంది ప్రజలపై దుష్ప్రభావం చూపే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే డంపింగ్ యార్డు పనులను ఆపాలని, డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తున్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ జైపాల్‌రెడ్డి, ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే.రాజయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు, జేఏసీ నాయకులు రామకృష్ణ, మల్లేశం గౌడ్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పురస్కారాలు మరింత బాధ్యతలను పెంచుతాయి : జస్టిస్ చంద్రయ్య

**చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:** సమాజంలో వివిధ సేవలందిస్తూ పురస్కారాలు అందుకున్న వారికి మరింత బాధ్యతను పెంచుతాయని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం, ఉగాది పండుగ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించివారికి సేవా స్వర్ణనంది, విశ్వాసు ఉగాది జాతీయ స్థాయి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ స్థాపక అధ్యక్షుడు ఇఎస్.సూర్యనారాయణ మాష్టారు, ప్రధాన కార్యదర్శి ఇ.సూర్యతేజ సూభ్రాంత్ మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ చంద్రయ్య హాజరై వైద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న సేవలందిస్తున్న లయన్స్ ఇంటర్నేషనల్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్, డిస్ట్రిక్ 320ఏ లయన్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డికి వైద్య సేవా రత్న జాతీ

డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డికి పురస్కారాన్ని అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య

య పురస్కారం ను అందజేశారు. సంస్థ అధ్యక్షుడు సూర్యనారాయణ మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఖ్య శాస్త్ర నిబంధనలు దైవజ్ఞ శర్మ, ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మందడి కృష్ణారెడ్డి, కూచిపూడి నాటి గురువు భారతి, లయన్ నైనా దేవి, ఉమా శంకర్ రెడ్డి, కృష్ణాది శేషు తదితరులు పాల్గొన్నారు.

## బహుగళ గాయకుడు పేరి నాగేశ్వర్ రావు

గాయనీ గాయకులు పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మిలను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:** బహుగళ గాయకుడు పేరి నాగేశ్వర్ రావు అని ప్రముఖ రచయిత, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ పూర్వ జనరల్ మేనేజర్ వి.హరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధృతి మ్యూజికల్ అకాడమీ ఇషాన్ ఫౌండేషన్, విజయ క్రియేషన్స్ సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పాత కొత్త పాటలతో సుమధుర సినీ సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయగానసభ లోని కళా మారుతీ కళావేదికలో నిర్వాహకులు పేరి నాగేశ్వర్ రావు, పేరి విజయలక్ష్మి నిర్వహణలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన హరి శ్రీనివాస్ మాట్లాడుతూ సంగీత పరంగా ఎందరో గాయకులకు తమ వేదిక పై అవకాశాలు కల్పిస్తూ సామాజిక పరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పేరి దంపతులు ఆదర్శప్రాయులని ప్రశంసించారు. గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు తో పాటు సంగీత పరంగా సినీ పాటల విభావరి లు పలు వేదికల పై నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథితులుగా పేరి భీమశంకరం, పేరి దేవి, సిండికేట్ బ్యాంకు పూర్వ ఏజీఎం పేరి కామేశ్వర రావు, స్వరకిన్నెర త్రినాథ్ రావు పాల్గొనగా పేరి నాగేశ్వర్ రావు, పేరి విజయ లక్ష్మి స్వర సారథ్యంలో గాయకులు హనుమంత, కర్రా శ్రీనివాస్, కళ్యాణి దేశ్ పాండే, ప్రసన్న తదితరులు పాల్గొని అద్భుతంగా గానం చేసారు. అనంతరం పెరి నాగేశ్వర రావు పెరి విజయ లక్ష్మి లను అతిథులు ఘనంగా సత్కరించారు.

## నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

-ఎమ్మెల్యే ముఠాగోపాల్

ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం పనిచేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని రామ్‌నగర్ డివిజన్ రిసాల కుర్షిద్ లో సమస్య పై స్థానికుల ఫిర్యాదు మేరకు జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ముఠాగోపాల్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో స్థానికులు ఎమ్మెల్యేను కలిసి గోల్కొండ చౌరస్తా నుండి రిసాలకుర్షిద్ వరకు, మజీద్ వరకు సీసీ రోడ్డు, ముస్లిం స్మశానంలో స్ట్రీట్ దీపాలు ఏర్పాటు చేయాలని, మెస్పాచర్చి లైన్ అంబేద్కర్ నగర్ పలు ప్రాంతాలలో డ్రైనేజీ, మంచి నీటి పైప్ లైన్ వేయాలని కోరారు. వీధిదీపాలను ఆధునీకరించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. వాటర్‌బోర్డు డీజీఎం మోహన్ రాజు, మేనేజర్ శివసాయి, సూపెర్వైజర్ గౌస్, జిహెచ్ఎంసి డీఈ గీత, ఏఈ మురళీ ఇతర సిబ్బంది తో పాటు రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షులు టీ.శంకర్ ముదిరాజ్.ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి.ముచ్చకుర్తి ప్రభాకర్.ముక్తార్ హుస్సేన్, ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్. ప్రవీణ్ ముదిరాజ్. ఇలామ్ హుస్సేన్. పూస గోరక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యపై జాజుల చేసిన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

-లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొన వలసి వస్తుంది
-పలు బిసి సంఘాలు హెచ్చరిక

**సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యపై బిసి నాయకుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని పలు బిసి సంఘాలు డిమాండ్ చేశాయి. వేలాది ఉద్యమాలు చేసి, జీవోలను తీసుకువచ్చి కోట్లాది మందికి విశేషమైన సేవలు అందించిన ఆర్.కృష్ణయ్యను జాజుల విమర్శించడం సిగ్గుచేటని బిసి సంఘాల నేతలు విమర్శించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి విద్యార్థి, యువజన సంఘం అధ్యక్షుడు రాంమూర్తిగౌడ్, బిసి నేతలు ర్యాగ రమేష్, నీల వెంకటేష్, సి.రాజేందర్, అనంతయ్య, నిఖిల్‌పటేల్ మాట్లాడుతూ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ఒక సమావేశంలో తన స్థాయికి మించి ఆర్.కృష్ణయ్యపై తప్పుడు ఆరోపణలు చేశారని, భవిష్యత్తులో తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేహశుద్ధి తప్పుదని, రాళ్ళతో దాడి చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఆర్.కృష్ణయ్య ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని, ఏ పార్టీలో చేరలేదని, రాజకీయ పార్టీలే పిలిచి ఆయనకు పదవులు ఇచ్చాయన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాంమూర్తిగౌడ్

ఆయనకు పలు రాజకీయ పార్టీలు పదవులు కట్టబెట్టడం ఓర్వలేక, అధికార పార్టీలకు అంటకాగుతూ జాజుల తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు.జాజుల మాత్రం రాజకీయ పార్టీలు, నాయకులతో కొమ్ము కాస్తు రాత్రిళ్ళు డబ్బుల సంచులు తెచ్చుకుంటున్నారని వారు ఆరోపించారు. ఆయనపై ఆరోపణలు రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు సవాల్ విసిరారు. జాజుల తక్షణమే ఆర్.కృష్ణయ్యకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక మీదట కృష్ణయ్యపై ఆరోపణలు చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## కార్మికుల జీతాలు పెంచకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం

-రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి జైపాల్ రెడ్డి

**అత్తాపూర్ మార్చి24,ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు సోమవారం మున్సిపల్ సంఘం మండల కార్యదర్శి ఆనంద్ అద్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు.ఈ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ..రాష్ట్రంలో మున్సిపల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేసేటువంటి కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు. పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి అధీనంలోనే ఉన్నది వెంటనే కార్మికులకు జీతాలు పెంచాలన్నారు.కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగి మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలన్నారు. కార్మికుడు మరణిస్తే 30 వేల రూపాయలు దాన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలి. పండుగ, జాతీయ, సి ఎల్, సెలవులు

అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన మరియు అనారోగ్యం పాలైన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి ఒకసారి కిట్టు ఇస్తున్నారు. సంవత్సరానికి రెండు సార్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికల సమస్యలు పరిష్కరించకుంటే కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు .పోరాడితే పోయేదేమీ లేదు బానిక సంఖ్యలు తప్ప అని మన్నిపడ్డారు పాలకులు ఎవరు వచ్చినా బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సంఘం నాయకులు, ఏ.రాజు, ఏ.సాయిలు, నరసింహ, శ్రీకాంత్, నరేష్, పెంటయ్య, అండాలు, కలమ్మ , శాంతమ్మ , మంగమ్మ , శివరాణి, కార్మికులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జస్టిస్ వర్మను తక్షణమే అరెస్టు చేయాలి

-వి.ఎస్.బోస్ డిమాండ్

**సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** ఢిల్లీ జస్టీస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు ఆధారంగా తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. వర్మకు నిజాయితీ, న్యాయ వ్యవస్థ మీద గౌరవం 

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**నవాబుపేట, మార్చి24, ప్రభాతవార్త:** ప్రభుత్వంద్వారకళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాల ద్వార అంధించిన ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలోసద్వినియోగంచేసుకోవాలని చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆడపిల్లలవివాహాలుభారంకాకూడదని, బాల్య వివాహాలను నిర్మూలించాలని కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్పథకాలను రూపొందించారని ఈ నేపథ్యంలోనే ఈ ఆర్థికసహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులను దుభాం చేయకుండాసరైనవిధంగాసద్వినియోగంచేసుకోవాలని సూచించారు. అర్హులైనా ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. నిర్దేశించిన దృవీకరణనకళ్ళు జతచేస్తే సరిపోతోందని ఆయన అన్నారు. సరైనా దృవీకరణ పత్రాలు లేని పక్షంలో అలస్యం అయ్యే ప్రమాదం ఉంటుందని చెప్పారు. అదేవిధంగా సరైనా వయసు లేకుండా వివాహాలు చేయకూడదని ఆయన బాల్యవివాహం చట్టరిత్యా నేరమని ఈ పథకాలకు కూడా అర్హత ఉండదని అన్నారు. తహశీల్దార్ జయరాం, ఎఎంసీచర్మన్ గీతాసింగ్, డైరెక్టర్లనర్సింహారెడ్డి, రాకశేఖర్రెడ్డి, లింగం, కుమార్, నాయకులు సుధాకర్రెడ్డి, ప్రభాకర్లు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు వెళ్లిన యాచారం రైతులు

విజ్ఞాన యాత్రలో పాల్గొన్న అధికారులు రైతులు

**యాచారం, మార్చి 24, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని పాయిలెట్ ప్రాజెక్టు ఉద్యానవన రైతులను ఇబ్రహీంపట్నం ఉద్యాన శాఖ అధికారి నవీన్ ఆధ్వర్యంలో విజ్ఞాన విహారయాత్ర సోమవారం వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడిఎస్ నాగరత్నం, ఏ డి హెచ్ అరుణ, హెచ్ఓసౌమ్య, హెచ్ఓ హిమబిందు లు హాజరైనారు. తలకొండపల్లి మండలం కోరికుంట తండాలో పట్టు పరిశ్రమ పై అవగాహన కల్పిస్తూ రైతులకు పరిశ్రమలను చూపించారు. ఫరూక్నగర్ మండల విట్యాల గ్రామం కేతి ఫార్మ్స్లను పర్యటించారు. కేతిఫార్మ్స్లోని షేడేడ్ నెట్ హౌస్లను పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారానే మెరుగైన లాభాలు పొందవచ్చు అని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఖర్చు పెరిగి దిగుబడులు తగ్గుతున్న తరుణంలో ఆధునిక పద్ధతులద్వారాతక్కువఖర్చుతోఎక్కువపంటల పండించాలని నేపథ్యంలో రైతులకు విజ్ఞాన యాత్ర తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధిక సబ్సిడీలద్వారా పట్టు పరిశ్రమ, షెడెడ్ వ్యవసాయానికి రైతులు ముందుకు సాగాలని పేర్కొన్నారు. రైతులు కాశమల రాములు, సురేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

## విశ్వకర్మ ఉద్యోగ సంఘం అధ్యక్షులుగా కృష్ణమాచారి

**యాచారం మార్చి 24 ప్రభాతవార్త :** యాచారం మండలం నంది వనపర్తి గ్రామానికి చెందిన పోలోజు కృష్ణమాచారి రంగారెడ్డి జిల్లా వేద విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులుగా కృష్ణమాచారి ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్ ఆర్గనైజన్ సెక్రెటరీగా పోలోజు సురేందర్, ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి ఈసిసభ్యులుగా పి రవీందర్ చారి, పిబ్రహ్మచారి, పి భగవాన్చారి, రాష్ట్రప్రధాన కార్యదర్శిగా నాగచారి, విసాయిలనుఎన్నుకున్నట్లుతెలిపారు. ఈనందర్భంగాకృష్ణమాచారి మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికోసం తనుఅహర్నిశలుకృషి చేస్తానన్నారు. నమ్మకంతోఈబాధ్యత అప్పగించినసంఘంపెద్దలకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

ఆశా వర్కర్లను తలకొండపల్లిలో అరెస్టు చేసిన పోలీసులు

**తలకొండపల్లి మార్చ్ 24, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలో నీ ఆశ వర్కర్లను సోమవారం నాడు స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ముందు ధర్నా నిర్వహించే కార్యక్రమానికి ఆశాకార్యకర్తలు వెళ్తున్నారా అనే సమాచారంతోముందస్తుగాస్థానిక పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు అనంతరం పూచి కత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగాసిపిఎంనాయకులుపెంటయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఉద్యమాలు చేస్తుండగా ముందస్తుగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్ల డిమాండ్ వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. స్థానిక ఎస్సైశ్రీకాంత్, ఆశ వర్కర్ల సంఘం తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి శిరీష, ఆశవర్కర్ నరసమ్మ , చంద్రకళ తదితరులు ఉన్నారు

## బీరప్ప జాతరకు మాజీ ఎమ్మెల్యే ఆనంద్

**ధారూరు, మార్చి24, ప్రభాతవార్త:** మండలపరిధిలోని ఎబ్బ నారు గ్రామంలో సోమవారం బీరప్ప జాతరఘనంగా జరిగింది. ఈ జాతరకు వికారాబాద్ మాజీఎమ్మెల్యే, జిల్లాబీఆర్ఎస్పార్టీఅధ్యక్షుడు మెతుకు ఆనంద్హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంమాజీ ఎమ్మెల్యేకు పలువురు సన్మా నించారు. మండలపార్టీఅధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సంతోష్, నాయకులు శశాంక్, మహేష్, వంశీగౌడ్, మాజీ సర్పంచ్

# గాజులగూడెంలో సిపిఐ జెండావిష్కరణ

**శంకర్పల్లి, మార్చి24, ప్రభాతవార్త:** సిపిఐ శతాబ్దిఉత్సవాల సందర్భంగా శంకర్పల్లిమండలంలోని గాజుల గూడెం గ్రామంలో సిపిఐ గ్రామశాఖ కమిటీ ఆధ్వర్యంలో జెండానుఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిపాలమాకులజంగయ్య, సిపిఐరాష్ట్రకౌన్సిల్సభ్యుడు కే రామస్వామి, సిపిఐ జిల్లాకార్యదర్శిసభ్యుడు ఎంప్రభు లింగం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్లసత్యనారాయణపాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టుపార్టీలు పేదలబడుగుబలహీనవర్గాలకోసంఅనునిత్యం పోరాటం చేస్తూ గ్రామాలలో జరుగుతున్న అరాచకాల పైన దౌర్జన్యాల పైన పేదలకు అండదండఉంటూ నిరంతరం పోరాటంచేసేది ఎర్రజెండా అని ఎర్రజెండాను కాపాడే బాధ్యత పేదప్రజలను సిపిఐ జిల్లాకార్యదర్శి పాలమాకుల జంగన్న జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి సుధీర్ అధ్యక్షతన గాజులగూడెంలో గ్రామశాఖ సమావేశంఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చినవాగ్దానాలను తక్షణమేఅమలు పరచాలని రైతుబంధు ఇళ్ల స్థలాలు రేషన్కార్డులు పింఛన్లను ఇవ్వాలని అదేవిధంగా చేవెళ్ల మండల కేంద్రంలో 75సర్వే నెంబర్లుగత రెండు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకునివారికి న్యాయం చేయాలనివారు కోరారు వారి సందర్భం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు చేవెళ్లఇండ్లస్థలాలు పేద ప్రజలకు ఇవ్వాని వారి డిమాండ్ చేశారు.

అదే విధంగా రాష్ట్రప్రభుత్వం కూడాఎన్నికలఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలుచేయాలనివారుడిమాండ్చేశారు. రాష్ట్రకౌన్సిల్ సభ్యులు చేవెళ్ల నియోజకవర్గంకేరామస్వామిజిల్లా కార్యవర్గ సభ్యుడుఎంప్రభులింగం ఏఐటిసి జిల్లా కార్యదర్శి సత్యం సిపిఐ శంకర్పల్లి మండలం నాయకులు గోపాల్ రెడ్డిగాజుల గూడెం శాఖ గ్రామ కార్యదర్శి మల్లారెడ్డి ఎండి రావు గ్రామ కార్యకర్తలు శాఖ సమావేశంలో పాల్గొన్నారు .

## ఆశా వర్కర్ల అరెస్టు అప్రజాస్వామికం

**శంకర్పల్లి, మార్చి 24, ప్రభాతవార్త:** ఆశ వర్కర్ల అరెస్టు అప్రాజస్వామికమని ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు నాగమణి సిఐటియు మండల నాయకురాలు భవాని, కోశాధికారి స్వప్న అన్నారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం కాదని కెసిఆర్ బాటలో నడుస్తున్న ప్రభుత్వం అని అన్నారు రాబోయే రోజులలో కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా 18వేల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా కల్పించాలని ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆశ కార్యకర్త సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తుంటే ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు పోలీసు అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఎంత అరెస్టులు చేస్తే అంత ఎత్తున ఉద్యమాలు ఎగిసిపడతాయన్నారు.

## అంబేద్కర్ మహద్ సత్యాగ్రహానికి 98 ఏళ్లు

**ఘట్కేసర్, మార్చి24, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ మహద్ సత్యాగ్రహం చేసి 98 సంవత్సరాలు పూర్తి అయ్యిందని కెబిఆర్ డవలపర్స్ ఎండి. కర్మురి బాబురావు అన్నారు. ఘట్కేసర్లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 206వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. బాబురావు విచ్చేసిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మీసాల రాజేశ్కుమార్ మాట్లాడుతూ మహరాష్ట్రలోని కోలాబా జిల్లాలోమహద్అనేగ్రామంలోత్రాగునీటికోసంచెరువుఉండేదని నిమ్మజాతులను ఆచెరువు నీటిని త్రాగడానికి అనుమతించేవారు కాదని తెలిపారు. అంబేద్కర్ చొరవతో 1927 మార్చి 19న కోలాబా జిల్లా నిమ్మజాతుల సభ మహద్లో ఏర్పాటు చేయగా పదివేల మంది హజరయ్యారని తెలిపారు. అంబేద్కర్ యువజనసంఘంఅధ్యక్షులు మేకల దాసు, బండారు రాందాసు, వెంకటేశ్వరరావు, బాలనగరం గణేశ్గౌడ్, కె.మహిపాల్, జగదీష్, శ్రీరామ్, విష్ణు, ఎల్లేశ్, అఖిల్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వశిష్టకు స్టోన్ మర్చంట్ అసోసియేషన్ చేయూత రూ.51వేల విరాళం

**తాండూరు, మార్చి24, ప్రభాతవార్త:** అరుదైనకాలేయవ్యాధితో బాధ పడుతున్న చిన్నారివశిష్టకుతాండూరు స్టోన్మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చేయూత అందించారు. చిన్నారి వశిష్ట కాలేయ వ్యాధితో బాధపడుతున్న నేపత్యంలోకాలేయ మార్పిడి కోసం ఆర్బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్రెడ్డి పిలుపుతో తాండూరు స్టోన్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.51వేల అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, ఉపాధ్యక్షులు అన్వర్, కార్యదర్శి జుబేర్లాల, కోశాధికారి జైనుద్దీన్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, సీనియర్పాత్రికేయులురవిశంకర్, అధ్యాపకులు పర్యాద రామకృష్ణ, సీనియర్ నాయకులు మసూద్, రమేష్, యువ నాయకులు జ్యోషి వికాస్, సచిన్ పాల్గొన్నారు.

## గురుకుల్ను అభివృద్ధిచేయాలని ప్రభాకర్రెడ్డి లేఖలు

**ఘట్కేసర్, మార్చి24, ప్రభాతవార్త:** ఘట్కేసర్లోనిగురుకుల్ విద్యా లయానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వంనిధులుమంజూరు చేయాలని ఘట్కేసర్ రైతుసేవాసహకారసంఘంమాజీ డైరక్టర్-ఎన్ఎఫ్ సీనగర్ మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్రెడ్డి సీఎం, మంత్రులు, ఆయా పార్టీల శాసనసభాపక్ష నేతలకు ఉత్తరాలనురాశారు. ఘట్కేసర్ గురుకుల్ విద్యాలయ అభివృద్ధి కోసం చేపట్టిన ఉత్తరాల ఉద్యమం సోమవారంతో 47వ రోజుకు చేరింది. ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో గురుకుల్ పూర్వవిద్యార్థులుసీఎం, మంత్రులకు గురుకుల్ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలనినిత్యంఉత్తరాలను వేస్తున్నారు. ఈమేరకు సోమవారం పూర్వవిద్యార్థిబొక్క ప్రభాకర్రెడ్డిఘట్కేసర్తపాలా కార్యాలయంలో ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించారు. చిల్కూరి కృష్ణారెడ్డి, కంది ప్రేమ్కుమార్, కొత్తకొండ వెంకటేశ్, అబ్బాస్అలీ, బొక్కజైపాల్రెడ్డి, అందెలఅభిలాష్, శివరాత్రిసురేశ్, అందెలసాయి, కేఫా, శ్రీనివాస్, సంతోష్, ప్రశాంత్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల బందోబస్తు ఎడిసిపి పర్యవేక్షణ

**ఘట్కేసర్, మార్చి24, ప్రభాతవార్త:** ఘట్కేసర్లో జరుగుతున్న పదవతరగతి పరీక్షల బందోబస్తును మల్కాజ్గిరి అదనపు డిసిపి ఎస్.వెంకటరమణ సోమవారం పరిశీలించారు. ఘట్కేసర్ మున్సిపల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు డీసీపీ ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ పందిరి పరుశురాంతో కలిసి పరిశీలించి పరీక్ష జరుగుతున్న విధానాన్ని గమనించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఉండాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షకు హజరయ్యే సమయంలో పరీక్ష రాసి బయటకు వెళ్తున్న వేళల్లో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సీఐకి సూచించారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు ఘన సన్మానం

**శంకర్పల్లి, మార్చి 24, ప్రభాతవార్త:** శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, ఆయన సతీమణి కాశెట్టి నీరజను సాయంత్రం కే సి ఎం కన్వెన్షన్ హాల్లో శంకర్ పల్లి పట్టణానికి చెందిన డైనమిక్ లేడీ గ్రూప్ మహిళలు శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కై నిరంతరం పాటు పడతానని అన్నారు. తనను సన్మానించిన శంకర్ పల్లి పట్టణ లేడీ డైనమిక్ గ్రూప్ మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ దయాకర్కు నర్సింగ్రావు సన్మానం

**ఘట్కేసర్, మార్చి24, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన అద్దంకి దయాకర్ను జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్రావు సన్మానించారు. జాతీయ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు-తెలంగాణ ఉద్యమ నేత అద్దంకి దయాకర్ను ఇటీవల ప్రభుత్వం ఎమ్మెల్యేల కోటా ద్వారా ఎమ్మెల్సీగానియమించడంతోఆయననివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి బొగ్గుల వెంకటేశ్, మాలమహానాడు నాయకులు అల్లిబిల్లి మహేందర్లు ఉన్నారు.

## వాహనదారులకు అవగాహన

**షాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ గ్రామ రహదారిపై పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగాసిఐకాంతారెడ్డిమాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగారోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. హెల్మెంట్ లేకుండా రహదారిపైకి ఎవరు కూడా వాహనాన్ని తీసుకురావద్దని, మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దన్నారు మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**షాబాద్, మార్చి24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంకాదని, ఆశావర్కర్లఅక్రమఅరెస్టులనుతీవ్రంగా ఖండి స్తున్నామని సిఐటియుషాబాద్ మండల నాయకులు శ్రీనివాస్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు తెలంగాణ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా సిఐటియు షాబాద్మండల నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు 18000 ఫిక్స్డ్ వేతనం ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఎన్నికల అనంతరం వారి హామీని తుంగలో తొక్కి గాలికి వదిలేశారని అన్నారు కాబట్టి ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారానికైకాంగ్రెస్ప్రభుత్వఎన్నికలహామీనెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం ఉద్యమాలను అణచి వేయాలని చూడడం సరైంది కాదన్నారు పోలీసు అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలనుఆపలేరనిఎంతఅరెస్టులు చేస్తే ఉద్యమాలు అంత ఉవ్వెత్తున ఎగిసిపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ముందస్తు పోలీసులు అరెస్టు చేసిన వారిలో షాబాద్ మండల ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## రైతు సేవ ఉత్పత్తిదారుల వార్షిక మహాసభ

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షురాలు

**కొడంగల్, మార్చి24 ప్రభాతవార్త:** కొడంగల్ మండల పరిధిలోని ప్యాలమద్ది గ్రామంలో సోమవారం రైతు సేవలో ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ 11వ వార్షిక మహాసభను నిర్వహించారు. రైతు సేవ ఉత్పత్తి దారులసంఘంఅధ్యక్షురాలునాగమ్మఅధ్యక్షతన నిర్వహించిన మహాసభకు 700మందిసభ్యులు హజరైయా యరు. కొడంగల్ ఫార్మర్ సర్వీసెస్ ప్రొడ్యూసర్ కంపెనికి 46 గ్రామాల్లో సభ్యత్వం ఉన్నట్లు ప్రకటించారు. గత సంవత్సంసుమారు600 మంది మహిళలకు ఆర్థిక సేవలు అందించి 300మంది మహిళా రైతులుసేంద్రీయ వ్యవసాయాన్ని చేపట్టినట్లుతెలిపారు. మహిళలకునాణ్యమైనసేంద్రీయఎరువులు, మందులు అందించడంద్వారా వారు పూర్తి మద్దుతు పొందినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1000 మంది రైతులతో సేవలు విస్తరించడానికి అలాగే జిల్లా మొత్తం 3 లక్షల మహిళలకు డిజిటల్ టెక్నాలజీ శిక్షణలు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కంది, వేరుశనగ, వామను ఈప్రాంతాల్లోనే సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పత్తిని కూడా సేంద్రీయ పద్ధతిలో పండించి మహిళా రైతులకు నాణ్యమైన సేంద్రీయ అడుగు మంఉలు, పురుగుమందులు సబ్సిడీలను అందిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాపార అభివృద్ధి కోసం ప్రస్తుత స్థలంలో చిన్న డ్రైర్, వర్మి కంపోస్టు యూనిట్, వేప పిండి యూనిట్ నమూనా వ్యవసాయ కేంద్రం వంటి సౌకర్యాల ఏర్పాటుపై నిర్ణయాలు తీసుకున్నట్లు అధ్యక్షురాలు తెలిపారు. ఈ సమావేశంలోయాక్సిస్ లైఫ్లి హుడ్ ప్రతినిధులు శ్రీకృష్ణ గోపాల్, రాకేష్, ముఖ్య అతిథులుగా హజరై సంస్థ అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అదనంగా సిబ్బంది అబ్దుల్ రజాక్, నీలమ్మ, చంద్రకళ, విశ్వజ, కొడంగల్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈఓ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది దారుణ హత్య : న్యాయవాదుల కోర్టు బహిష్కరణ

## ఇజ్రాయిల్ పార్థివ దేహానికి పలువురు సంతాపం

**మహేశ్వరం, మార్చి 24 ప్రభాతవార్త:** మహేశ్వరం మండలంసీనియర్ న్యాయవాది ఎర్రబాబు ఇజ్రాయిల్ సోమవారం ఉదయం నగరంలోని సంతోష్నగర్ న్యూమారుతినగర్లో తన నివాసానికి కొద్దిదూరంలో దారుణ హత్యకు గురైయ్యారు. ఈ సంఘటన తెలియడంతో స్థానికంగా ఆయన స్వంతగ్రామమైన తుమ్మలూర్ తో పాటు మహేశ్వరం మండలంలోని పలుగ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు.

సుదీర్ఘ కాలంగా న్యాయవాదిగా కాంగ్రెస్ పార్టీలో కీలకవ్యక్తిగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచేస్తూ వస్తున్న ఇజ్రాయిల్ హత్యకు గురికావడం ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. సోమవారం ఉదయం నగరంలోని తన నివాసం నుంచి వాకింగ్కు వెళ్లి తిరిగివస్తుండగా ఇంటిసమీపానికి కొద్దిదూరంలో ఇజ్రాయిల్పై అతనికి పరిచయస్తుడైనా దస్తగిరి అనేయువకుడు కత్తితోపొడిచి హత్యచేసి పోలీసులకు లొంగి పోవడం, ఈ సంఘటన సోషల్, ఎలక్ట్రానిక్ మీడియాలో వైరల్ కావడంతో ప్రజలంతా ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, ప్రజల్లో ఆందోళనకు గురైయ్యారు.

ఈ దాడిలో గాయపడిన ఇజ్రాయిల్ను డీఆర్డీఏ అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ హత్య అత్యంత హేయకరమని తీవ్రంగా ఖండించారు. ఈ హత్యకుగల కారణాలపై సమగ్ర విచారణజరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు. స్థానికంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివిధరాజకీయా పార్టీల నాయకులు, మహేశ్వరం జడ్జీ, న్యాయవాదులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రాష్ట్రంలోని జిల్లాకోర్టులో న్యాయవాదులు విదులు బహిష్కరించి న్యాయవాది ఇజ్రాయిల్ను చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**తలకొండపల్లి, మార్చ్24, ప్రభాతవార్త;** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ఆదివారం రాత్రి భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్రం కోసం ప్రాణాలు వదిలిన భగత్ సింగ్, రాజగురు, సుగదేవుల 94వ వర్ధంతి సందర్భంగా పడకల్ గ్రామంలోవారి చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాస్థానిక భగత్సింగ్ కమిటీ అధ్యక్షులు మహేష్ రవిలు మాట్లాడుతూ స్వాతంత్రపోరాటంలో1907 సెప్టెంబర్ 28 నుంచి 1931మార్చి 23వరకు భారతస్వాతంత్రం కొరకు అనేక పోరాటాలు చేసితుదకు బ్రిటిష్వారు వారినిఉరితీసినట్లువారు చెప్పుకొచ్చారు. వారి సేవలను స్మరించు కుంటూ దేశపౌరులుగా గుర్తించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందనిఈ సందర్భంగా వారుతెలియజేశారు. మహేష్ రవి పెంటయ్య ఉన్నారు.

## కడ్తాల్లో ప్రజా చలివేంద్రం ప్రారంభం

**కడ్తాల్, మార్చి 24, ప్రభాతవార్త :** కడ్తాల మండల కేంద్రంలోని ప్రజాచౌక్ వద్ద వివేకానందా యూత్ అసోసియేషన్, తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా చలివేంద్రాన్ని ఎర్రోళ్ల రాఘవేందర్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా లతో కలిసి మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్నాయక్ ప్రారంబించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు, జాతీయబిసిసంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ లాంటి నాయకుల సేవలు ఈ సమాజానికి అవసరమని ఆయన రాఘవేందర్ నుఅభినందించారు. బిఆర్ఎస్మండలఅధ్యక్షులుకంబాలపరమేష్, జహంగీర్ బాబా, లాయక్అలీ, రావుల కుమార్ గౌడ్, పోతుగంటి అశోక్, హైతరాజు శివకుమార్, సందీప్ రెడ్డి, కుంభంగోపికృష్ణ, చెన్నమొని కృష్ణ, కోనేటి జంగయ్య, కంటేకర్ వెంకటేష్, దుడ్డు నాగరాజు, కను

## నేడు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహోత్సవం

ఆలయంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి

**శంషాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:**
శంషాబాద్ పట్టణంలోని కుమ్మరిబస్సులో శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహోత్సవానికి భక్తులు భారీసంఖ్యలో తరలివచ్చి అమ్మవారు స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని దేవాలయ భక్తమండలి సభ్యులు కోరారు. కుమ్మరిబస్సులో వెలసిన శ్రీశాంభవిసమేత స్ఫటిక శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మా మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కళ్యాణమహోత్సవం అనంతరం భక్తులకు భోజనసదుపాయం ఏర్పాటుచేసినట్లు వారు ప్రకటించారు. మూడురోజులపాటు జరిగే అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఘన్‌శ్యామ్‌పటేల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లైటింగ్ అలంకరణ అనిల్ లకుటియా. కిషన్ అగర్వాల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆడపిల్లలు నిర్భయంగా వ్యవహరించాలి

**–ఎస్ఐ అరుణ్‌కుమార్**

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ అరుణ్‌కుమార్

**నవాబుపేట, మార్చి 24, ప్రభాతవార్త:**
ఆడపిల్లలు వ్యక్తిగతమైన, సామూహిక వ్యవహారాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కెజిబివి ఆశ్రమపాఠశాలలో బాలికల ఎంపవర్‌మెంట్‌పై విద్యార్థినులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవాలని చెప్పారు. ఏదైనాసమస్య ఎదురైనప్పుడు దానిని ఇతరులతో పంచుకోవాలని పరిష్కారం కోసం కృషిచేయాలని ఆయన అన్నారు. మంచి చెడులను పసిగట్టే కనీస అవగాహనను ప్రతి ఆడపిల్ల కలిగి ఉండాలని సూచించారు. ఆడపిల్లలకు అనుకోనిసమస్యలు ఎదురవుతాయని వాటిని తెలివిగా ఎదుర్కోవాలని చెప్పారు. జఠిలమైనసమస్య ఏదైనా ఉంటే పేరెంట్స్‌కు తెలపాలని అన్నారు. వ్యక్తిగతపరమైన ఇబ్బందులకు కూడా భయపడకుండా తెలపాలని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్, ప్రధానోపాధ్యాయుడు పాండు, పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీలత, ఉపాధ్యాయులు, మహిళాకానిస్టేబుళ్ళు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై అవగాహన ఉందా?

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్

**జిల్లేడుచౌదరిగూడ, మార్చి 23, ప్రభాతవార్త:**
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపథకం లక్ష్మీదేవిపల్లిప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్‌నాయకులకు అవగాహన ఉందా అని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ అన్నారు. సోమవారం జిల్లెడుచౌదరిగూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు ఎంతో కృషిచేశారని అన్నారు. ఇందులోభాగంగానే ఉదండపూర్‌లో ప్రాజెక్టునిర్మాణం పనులుచేపట్టినట్లు పేర్కొన్నారు. ఉదండపూర్‌పనులు పూర్తి అయితే లక్ష్మీదేవిపల్లిప్రాజెక్టు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ప్రాజెక్టునిర్మాణంపై అవగాహనలేకుండా కాంగ్రెస్‌నాయకులు గొప్పలుచెప్పుకోవడం సరికాదని అన్నారు. కెసిఆర్‌వల్లనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపనులు జరుగుతాయని అన్నారు. ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లికి నీరు తీసుకువచ్చేందుకు కాలువనిర్మాణంకోసం సర్వేలు పూర్తయినట్లు పేర్కొన్నారు. గతప్రభుత్వం చేసినపనులకు ఇప్పటిప్రభుత్వం గొప్పలుచెప్పుకుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండి యాదయ్య, మోతిలాల్, జబ్బార్, బాబురావు, రాజు, గణేష్, మల్లేష్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ చేయాలి

**ధూళిమిట్ట, మార్చి 24, ప్రభాతవార్త :** ఏప్రిల్ నుండి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తహశీల్దారు సింహాచలం మధుసూదన్ అన్నారు. సోమవారం మండలంలోని రేషన్ డీలర్లతో తహశీల్దారు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాధి నుండి అన్ని రేషన్ దుకాణాల నుండి సన్న బియ్యం పంపిణి చేయాలని సూచించారు. ఎవరు కూడా దొడ్డు బియ్యాన్ని పంపిణి చేసిన చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

**చిన్నకోడూరు, మార్చి 24, ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎంతో దోహదం చేస్తాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని రామునిపట్లలో మిట్టపల్లి బైండ్ల మల్లవ్వ–రాజయ్యల జ్ఞాపకార్థం బిఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి గణేష్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి సోమవారం విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ననగ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్‌లను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొల్లం కుమార్, ఎంఎస్‌పి ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, పంతం శ్రీనివాస్, ఆకుల శివకుమార్, పంతం సాయికిషోర్, కట్కూరి శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి వారి కళ్యాణోత్సవంలో సుధశ్రీనివాస్‌గౌడ్

**గుమ్మడిదల, మార్చి 24 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధశ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కాట సుధ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల నమ్మకంతో ఆలయ బ్రహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని, ప్రజలంతా శాంతి, సంపదలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం రేవంత్‌రెడ్డి

**–టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్**



విజయోత్సవర్యాలీనిప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, మార్చి 24, ప్రభాతవార్త:**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం రేవంత్‌రెడ్డి అని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్లపెంపునకు, ఎస్సీ వర్గీకరణ అమలుకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపటంతో శామీర్‌పేట ఉమ్మడి మండలకాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున విజయోత్సవర్యాలీలో పాల్గొన్నాయి. సోమవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని అంబేద్కర్‌విగ్రహంవద్ద కాంగ్రెస్‌ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ప్రారంభించారు. దీనికిముందుగా డా. బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకంచేసి ఆతరువాత సిఎం చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకంచేశారు. తూంకుంటలో విజయోత్సవ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగ నిర్వహించారు. తూంకుంటలోని అంబేద్కర్‌విగ్రహం నుంచి దొంగలమైసమ్మ చౌరస్తావరకు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ బిసిరిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ అమలుకు చట్టబద్ధత కల్పించటానికి బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందటం సిఎం రేవంత్‌రెడ్డి చేసినకృషి అని అన్నారు. జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపల్‌కాంగ్రెస్ అధ్యక్షులు బి. జైపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్, ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, శామీర్‌పేట మండలకాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాల జరిగింది. గత 15నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగ ఎన్నికలుముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని, అదేవిధంగ బిసిలకోసం, ఎస్సీలకోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయం సిఎం రేవంత్‌రెడ్డికి ఆఘనత దక్కుతుందని వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వారితోపాటు గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులుఎస్. శ్రీనివాస్‌యాదవ్,మాజీ వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మాజీకౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, రామాలయంచైర్మన్ పెండెం లక్ష్మీనారాయణ, సొసైటీ మాజీ డైరక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మాజీసర్పంచులు ఎద్దు నాగేశ్‌యాదవ్, బి.కిషోర్ యాదవ్, డి.వెంకటేశ, పి.బాలనర్సింహ్మ, కె. కృష్ణారెడ్డి, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బి. అజయ్, నియోజకవర్గ అధ్యక్షులు రాహుల్ యాదవ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం. మహేందర్‌యాదవ్, ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, బి.జగన్నాధం, వంగ లక్ష్మారెడ్డి, టిఆర్ రవీందర్‌గౌడ్, రాము, మల్లేశ్‌యాదవ్, శంకర్‌గౌడ్, వెంకటేశ, రమేశ్, శ్రీనివాస్, హరిగోపాల్, జగదీశ్, దుర్గయ్య, రాజు, భస్వారెడ్డి, డి.సాయిబాబు, ప్రదీప్, పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాచారంలో వాహనాల తనిఖీ

ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న యాచారం పోలీసులు

**యాచారం, మార్చి 24, ప్రభాతవార్త:**
నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తప్పవని యాచారం సిఐ నందీశ్వర్ అన్నారు. యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సాగర్ రహదారిపై సిఐ నందీశ్వర, ఎస్సై మధు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీచేశారు. సాయంత్రం ముఖ్యంగా ఆటోలు మద్యంసేవించి నడుపుతున్నారని ఆరోపణలు వినిపించాయని వాటిని నియంత్రించడంకోసమే తనిఖీలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. నాసిరకం కాలంచెల్లిన ఆటోలను తక్షణమే ఆటోవారు మరమ్మతులు చేయించుకోవాలని లేదా వాటిని స్క్రాప్‌లో అమ్మివేయాలని ప్రమాదాల గురయ్యే అవకాశం నుంచి నియంత్రించడంకోసం చర్యలు తప్పవన్నారు. నెంబర్‌ప్లేట్ లేని, కాలం చెల్లిన వాహనాలను గుర్తించి వాటిని సీజ్‌చేస్తామని హెచ్చరించారు. గతంలో కాలం చెల్లి, లైట్లు పనిచేయకపోవడంతో సాగర్ రహదారిపై ఆటోల ప్రమాదం జరిగిందని వాటిని నివారించడంకోసం కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఉదయాన్నే ఆటోడ్రైవర్లు కొందరు గ్రామాలనుండి యాచారం వచ్చేవారు మద్యంసేవించి ఆటోలు నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిపై త్వరలో గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రయాణికుల ప్రాణాలు రక్షించాల్సిందిపోయి ఆటలాడితే డ్రైవర్లలైసెన్సులు సీజ్ అవుతాయని యాచారం సిఐ నందీశ్వర్ హెచ్చరించారు.

## కొడంగల్‌లో క్షయవ్యాధి నివారణపై ర్యాలీ

మాట్లాడుతున్న టిబి సూపర్‌వైజర్

**కొడంగల్, మార్చి 24, ప్రభాతవార్త:**
ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్‌కళాశాల విద్యార్థినులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి సూపర్‌వైజర్ రోహిత్ అలీ మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, ఆకలి లేకపోవడం, బరువుతగ్గడంలాంటి లక్షణాలుంటే కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలోలో టిబికి సంబంధించిన ట్రునాట్, మైక్రోస్కోపీ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. టిబి రోగం ఉన్నట్లు అనుమానం ఉంటే సమీప ఆరోగ్యకేంద్రానికి రోగిని పంపించాలని వాళ్ళకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రభుత్వ నర్సింగ్‌కళాశాల విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే రసమయి**

**బెజ్జంకి, మార్చి 24, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంతో పాటు రాంసాగర్ గ్రామాల్లో ఆయన పర్యటించి నష్టపోయిన వరి, మొక్క జొన్న, పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికి అందిని పంటలు వడగండ్ల వానకు నష్టపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడి అందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, రమేష్ యాదవ్,నరేష్, మహేష్, రాములు, ఓదేలు, తిరుపతి, శంకర్, అజయ్, రమేష్, రాజేందర్, నరేష్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ప్రారంభం

**చేర్యాల, మార్చి 24, ప్రభాతవార్త :** మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి–రమాదేవి జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్‌రెడ్డి తల్లిదండ్రులు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి అనితతో కలిసి పట్టణంలోని అంగడి బజార్‌లో సోమ వారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ చుంచు నాగేందర్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారం భించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావడం ఎంతో సంతోషకరమైనదన్నారు. బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మామిడాల లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మాజీ ఎమ్మెల్యే రస మయి బాలకిషన్ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు మహిపాల్‌రెడ్డి, తిరుపతి,లక్ష్మణ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, స్వామి, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో కోవిల్ అల్వార్ తిరుమంజనం

ఆలయంలో కొవిల్ అల్వార్ తిరుమంజనం పూజలు

**కొడంగల్, మార్చి 24, ప్రభాతవార్త:**
కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో 45వ వార్షిక బ్రహ్మోత్సవాల్లోభాగంగా సోమవారంఉదయం కోవిల్‌అల్వార్‌తిరుమంజనం నిర్వహించారు. కుంకుమ, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అలయాన్ని శుద్ధిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. నిత్యసేవలు, పూజా కైంకర్యాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, రత్నం, నందారం ప్రశాంత్‌లు తెలిపారు.

## ఘనంగా మల్లన్న జాతర

పూడూర్ గ్రామంలో బోనాల ఊరేగింపుతో మహిళలు

**మేడ్చల్, మార్చి 24, ప్రభాతవార్త:**
మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో సోమవారం మల్లన జాతరను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణం, అగ్నిగుండాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సతీ సమేతంగాపాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ.16లక్షలనిధులతో నిర్మించిన యాదవసంఘం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపునిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్, ప్రధానకార్యదర్శి సుదర్శన్, మాజీసర్పంచ్‌లు బాబు యాదవ్, జగన్‌రెడ్డి, యాదవసంఘం నాయకులు నర్సింహయాదవ్, శ్రీశైలం యాదవ్, గోపాల్‌యాదవ్, కృష్ణయాదవ్, మల్లేషియాదవ్, శశికుమార్ యాదవ్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఆసుపత్రిలో మహిళలకు అరుదైన ఆపరేషన్

**–శస్త్రచికిత్స తో కిడ్నీ తొలగింపు**

**తాండూరు, మార్చి 24, ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా తాండూరులోని బాలాజీ ఆసుపత్రిలో ఓ మహిళకు అరుదైన ఆపరేషన్ చేశారు. తీవ్రకడుపునొప్పితో బాధపడుతున్న మహిళకు ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి కిడ్నీతొలగించారు. ఇందుకు సంబంధించి ఆసుపత్రివైద్యులు డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపినవివరాలు, యాలాలమండలం దుబ్బతాండాకుచెందిన బాబ్యానాయక్‌భార్య పుల్లీబాయి గత9ఏళ్లుగా అనారోగ్యంతోబాధపడుతుంది. ఆమెకుకిడ్నీలోరాళ్లు, తదితరసమస్యలు ఉండటంతోపలు ప్రైవేట్ ఆసుపత్రులతోపాటు, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్నా ఫలితంలేకుండాపోయింది. ఆమె ఆరోగ్యంమరింతక్షీణించడంతో తాండూరులోని బాలాజీనర్సింగ్‌హోమ్‌కు తీసుకువచ్చారు. ఆసుపత్రివైద్యులు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆమెకుమెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేకవైద్యనిపుణులకు చూపించగా కిడ్నీపనితీరు సక్రమంగాలేక బాధపడుతున్నట్లు గుర్తించారు. సోమవారం డా.రణధీర్, డా.అనీష్, డా.ఆగధ, నాగదివ్య, మహాబూబ్, నూరియా వైద్యులబృందం శస్త్రచికిత్స చేసి కిడ్నీ తొలగించారు. సుమారు 3గంటలపాటు వైద్యులు శ్రమించి అరుదైన ఆపరేషన్ చేయడం జరిగిందని ఆసుపత్రి వైద్యులు సంపత్‌కుమార్ తెలిపారు. పుల్లీబాయికి ఆపరేషన్ సక్సెస్‌కావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తంచేస్తూ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలంటూ సిపిఎం ధర్నా

**చేర్యాల, మార్చి 24, ప్రభాతవార్త :** చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళిమిట్ట మండలాల్లో ఎండిన పంటలను పరిశీలించి ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రైతాంగానికి మద్దతుగా ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. అనం తరం మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. దేవాదుల నీటితో తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని వదిలి ఈ ప్రాంత చెరువులు,కుంటలను ముందస్తు నింపితే రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం నుండి అధికారులకు వినతి పత్రాలు అందిస్తూ,ప్రకటనలు చేస్తున్నప్పటికీనూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైన తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను నింపి ఈ ప్రాంతంలోని రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. అలాగే ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకటమావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్, తాడూరి రవీందర్, రాళ్ళబండి నాగరాజు, ఎండి.షఫి, ఆముదాల నర్సి రెడ్డి, పోలోజు శ్రీహరి,ముస్త్యాల ప్రభాకర్, చందు, ఇస్తారి, చక్రపాణి, బాలస్వామి, రమేష్, భరత్, సత్తయ్య, చంద్రం, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

రైతులకు అవగాహన కలిగిస్తున్న ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మణ్

**ధారూరు, మార్చి 24, ప్రభాతవార్త:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన సంస్థ, ఏరువాకకేంద్రం తాండూర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ ప్రత్యేక ప్రాజెక్ట్‌లో భాగంగా మండలకేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ ప్రదర్శన అధిక సాంద్రత పత్తిసాగుపై సోమవారం శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కోఆర్డినేటర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా పత్తిదిగుబడి నిలకడగా ఉందని, దీనినిపెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. అదేవిధంగా అధికసాంద్రత ఆవశ్యకత ను వివరించారు. ఈపద్ధతిలో పంటకాలం త్వరగాపూర్తిచేసుకొని జనవరిమాసంలో రెండోపంటలు పెసర,మి నుము వేసుకొని రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని చెప్పారు. ఏడిఏ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, అధిక సాంద్రతతో పత్తిని సాగుచేయడంవల్ల పంటకాలాన్ని తగ్గించుకోవడం కాకుండా అధికదిగుబడి పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా వికారా బాద్ డివిజన్లో పత్తిసాగు స్థితిగతుల గురించి రైతులకు వివరించారు. పంటను నాశనం చేసే పక్షులు, అడవిపందులు, కోతుల నుండి పంటను ఎలా రక్షించుకోవాలో ప్రదర్శన రూపంలో వివరించారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త సుధారాణి, శాస్త్రవేత్త డాక్టర్ సునీత, పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఏరువాకకేంద్రం శాస్త్రవేత్త యమునా, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సంజీవ్‌రాథోడ్, హరిప్రసాద్‌గౌడ్, శిరీష, రత్నమాల, కేశవ, కృష్ణ, వివిధగ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు గొప్ప గుర్తింపు

**–కరణం కార్తీక్‌కు అరుదైన గౌరవం**

కరణం కార్తీక్‌రావును సన్మానిస్తున్న టిబిఆర్ సంస్థ

**కొత్తూర్, మార్చి 24, ప్రభాతవార్త:**
సమాజసేవారంగంలో విశేష సేవలందించినందుకు కరణం కార్తీక్‌రావుకి దక్కిన గౌరవం. కొత్తూర్ పురపాలకకు చెందిన కరణం కార్తీక్‌రావు తను చేసే సమా